సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
డిజిటల్
మంగళవారం, జూన్ 25, 2024



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ నిలువున సంక్షోభాల పరిస్థితుల్లో చిక్కుకొని పోయింది. గత ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్ ద్వారా పరిశ్రమకు చేయూత ఇచ్చిందా? లేక పరిశ్రమను కుప్ప కూల్చిందా? అన్న చర్చ ప్రధానంగా పరిశ్రమలో జరుగుతుంది. గత ప్రభుత్వం హయాంలో కూడా కాటన్ వస్త్ర పరిశ్రమ వైపు కన్నెత్తి చూడ కపోవడంతో సైజింగ్, అద్దకం పరిశ్రమల తో పాటు కాటన్ ఉత్పత్తి చేస్తున్న మరమగ్గాల పరిస్థితి కూడా ప్రశ్నార్ధకంగా మారింది. విస్తరించిన పాలిస్టర్ రంగం బతుకమ్మ చీరల ఆర్డర్తో పూర్తిగా ప్రభుత్వంపైనే ఆధారపడి పరిస్థితి చోటుచేసుకుంది.

2 లో

# సిరి-శాల పరిస్థితేంటి?

సమస్యల నుంచి పరిశ్రమ గట్టెక్కుతుందా?

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పయనం ఎటువైపు?

## ఉపాధి కోసం నేతన్న విలవిల

- పక్క రాష్ట్రాలవైపు చూపు
- తెలంగాణ ప్రభ ప్రత్యేకం

## నేతన్నల ఆత్మహత్యలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే

- సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి కేటీఆర్ బహిరంగ లేఖ
- సమైక్య రాష్ట్రం నాటి సంక్షోభం తలెత్తిందన్న కేటీఆర్

2 లో

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342



## కేంద్ర రక్షణశాఖ మంత్రిని కలిసిన సీఎం, ఎంపీల బృందం

**తెలంగాణ ప్రభ, పాలేరు :** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో కలిసి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీలు సోమవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డితో పాటు మిగతా లోక్ సభ సభ్యులకు కేంద్ర మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న కీలక అంశాలను కేంద్ర మంత్రి ముందు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో రఘురాంరెడ్డితో పాటు ఇతర ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, చామల కిరణ్ రెడ్డి, సురేష్ షేట్కర్, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ ఉన్నారు.



## నేడు రఘురాంరెడ్డి ప్రమాణ స్వీకారం

**తెలంగాణ ప్రభ, పాలేరు :** ఖమ్మం ఎంపీ గా రామసహాయం రఘు రాం రెడ్డి మంగళవారం పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం చేయను న్నారు.ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి..భారీ మెజారిటీ సాధించి, రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచి న విషయం విదితమే.

తాజాగా పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో రెండో రోజైన మంగళవారం లోక్ సభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయను న్నారు. తెలంగాణ ఎంపీల తరఫున హాజర య్యేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు ఢిల్లీ చేరుకున్నారు. రఘురాం రెడ్డి ప్రమాణ స్వీకారం కోసం ఉభయ జిల్లాల నుంచి పలువురు ముఖ్య నాయకులు కూడా తరలివెళ్లారు.

# సిరిశాల పరిస్థితేంటీ?

## సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పయనం ఎటువైపు?

## సమస్యల నుంచి గట్టెక్కుతుందా?

- ఉపాధి కోసం నేతన్న విలవిల
- పక్క రాష్ట్రాలవైపు చూపు
- తెలంగాణ ప్రభ ప్రత్యేకం

**(అల్లే రమేష్, జర్నలిస్ట్, సిరిసిల్ల)**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ నిలువున సంక్షోభాల పరిస్థితుల్లో చిక్కుకొని పోయింది. గత ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్ ద్వారా పరిశ్రమకు చేయూత ఇచ్చిందా? లేక పరిశ్రమను కుప్ప కూల్చిందా? అన్న చర్చ ప్రధానంగా పరిశ్రమలో జరుగుతుంది. గత ప్రభుత్వం హయాంలో కూడా కాటన్ వస్త్ర పరిశ్రమ వైపు కన్నెత్తి చూడకపోవడంతో సైజింగ్, అద్దకం పరిశ్రమల తో పాటు కాటన్ ఉత్పత్తి చేస్తున్న మరమగ్గాల పరిస్థితి కూడా ప్రశ్నార్ధకంగా మారింది. విస్తరించిన పాలిస్టర్ రంగం బతుకమ్మ చీరల ఆర్డర్తో పూర్తిగా ప్రభుత్వంపైనే ఆధారపడి పరిస్థితి చోటుచేసుకుంది.



### ఉపాధి కోసం విలవిల..

వస్త్ర పరిశ్రమలో గత ప్రభుత్వం బతుకమ్మ చీరాల ఆర్డర్లకు సంబంధించి 200 కోట్ల పైగా బకాయిలు పడింది. పాలిస్టర్ మరమగ్గాలకు హైదరాబాద్ కేంద్రం గా అప్పటివరకు ఉన్న మార్కెట్ మహారాష్ట్రలో ని ఇచ్చల్ కరంజి వైపు వెళ్లిపోవడంతో ఇక్కడ పాలిస్టర్ పరిశ్రమ పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయింది. అప్పటిదాకా ఉపాధి కల్పిస్తున్న బతుకమ్మ చీరల ఆర్డర్లు నిలిచిపోవడంతో ఉత్పత్తిదారుల పైన కార్మికుల పైన తీవ్ర ప్రభావం పడింది. అనూహ్యంగా రాష్ట్రంలో ప్రభుత్వం మారిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొస్తున్న పాలసీలు పరిశ్రమను ఏ మేరకు ఆదుకుంటాయో అన్నది అకమ్యాగోచరంగా ఉందనే భావన మరమగ్గాల నిర్వహకుల్లో ఉన్నది. ఇప్పటికైతే పరిశ్రమలు అనేక యూనిట్లు మూతపడి ఉన్నాయి.

### పక్క రాష్ట్రాల వైపు చూపు..

ఇటీవల వస్త్ర పరిశ్రమలు ఉపాధి కోసం కార్మికులు తల్లడిల్లుతున్నారు. సిరిసిల్ల రాజు నగర్ లో ఇటీవల కార్మికుడు ఉపాధి కోసం అనేక ప్రయత్నాలు చేశారు. ఎక్కడ పరిస్థితి ఆశ జనకంగా కనిపించకపోవడంతో బలవన్మరణం చెందిన విషయం తెలిసిందే . ఇలాంటి విషమ పరిస్థితుల్లో పరిశ్రమ తిరిగి నిలబడుతుందన్న నమ్మకం లేకపోవడంతో ఉపాధి కోసం అనేకమంది పక్క రాష్టల వైపు చూస్తున్నారు. గతంలో మహారాష్ట్ర లోని బీవండి,గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ ప్రాంతాలకు వలస వెళ్లిన వాళ్లు తిరిగి స్వరాష్టానికి తిరిగి వచ్చేవాళ్ళు. ఇప్పుడు క్రమక్రమంగా ఉపాధి కోసం పలువురు కార్మికులు హైదరాబాద్, మహారాష్ట్ర లోని బీవండి,గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ వైపు చూస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. వలసలు ఇలాగే కొనసాగితే వస్త్ర పరిశ్రమ పరిస్థితి అగమ్య గోచరంగానే మారే ప్రమాదం ఉన్నది.

### పరిస్థితి గట్టెక్కేనా?

కష్టకాలంలో ఉన్న వస్త్ర పరిశ్రమను గట్టెక్కించేందుకు చేనేత జౌళి శాఖ కార్యదర్శిగా ఉన్న అలుగు వర్షిని అనేక ప్రతిపాదనలు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ముందు ఉంచారు. అనూహ్యంగా ఆమె బదిలీ కావడంతో ఆమె స్థానంలో ప్రిన్సిపాల్ సెక్రటరీగా శైలజ రామయ్యర్ వచ్చారు. గతంలోనూ ఇక్కడ శైలజ రామయ్యర్ పని చేసిన అనుభవం ఉండడంతో కొత్తగా ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీని సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కోసం ఎలా దోహదం చేస్తాయన్నది వేచి చూడవలసి ఉన్నది.

# నేతన్నల ఆత్మహత్యలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే

- సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ
- నేతన్నల ఆత్మహత్యలపై సుదీర్ఘ లేఖ
- సమైక్య రాష్ట్రం నాటి సంక్షోభం తలెత్తిందన్న సిరిసిల్ల ఎమ్మెల్యే

**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బహిరంగ లేఖ రాశారు. నేతన్నల ఆత్మహత్యలపై ఆయన సుదీర్ఘ లేఖ రాశారు. తెలంగాణలో జరుగుతున్న నేతన్నలవి ఆత్మహత్యలు కాదని... ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని విమర్శించారు. నేతన్నలకు ఉపాధి లేక ఉసురు తీసుకుంటున్నా ఆదుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటి వరకు 10 మంది నేతన్నలు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఆత్మహత్యలు ప్రభుత్వం చేసిన హత్యలే అన్నారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు పోతున్న పట్టింపు లేదా? అని ఆగ్రహం




వ్యక్తం చేశారు. తెలంగాణలో పదేళ్ల తర్వాత మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు జరుగుతున్నారన్నారు. సమైక్య రాష్ట్రం నాటి సంక్షోభం తలెత్తిందన్నారు.

గత ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను, నేతన్నలకు ఆర్డర్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిందని కేటీఆర్ విమర్శించారు. గతంలో అందిన ప్రతి కార్యక్రమాన్ని వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంపై కక్షతో నేతన్నల ప్రాణాలు బలిపెట్టొద్దని కోరారు. గతంలో నేతన్నలకు తమ పార్టీ, ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రస్తావిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి ఈ లేఖ రాశారు.

## తూము తెల్ల రవి యువసేన మరమ్మతులు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని దామర చెరువు తూము మరమ్మత్తు పనులు తెల్ల రవి యువసేన చేయూతనందించింది, చెరువు తూము మరమ్మతులకు నోచుకోక సైడ్ వాల్ పరిస్థితి అద్వానంగా మారి నీరు లీకేజీ అవుతుందని మరమ్మతులు చేపట్టాలని రైతులు ఆర్డీవో రాజేశ్వర్ కు ఇరిగేషన్ అధికారులకు కొద్ది నెలల క్రితం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. నిధులు లేవని అధికారులు చెరువు మరమ్మతు పనులను చేపట్టకపోవడంతో రైతుల కోరిక మేరకు తేల రవి యువసేన ఆధ్వర్యంలో మరమ్మత్తు పనులను చేపట్టడం జరిగింది. మరమ్మత్తులకు కావాల్సిన ఇసుక కంకర ఇతర మెటీరియల్ అందించి మరమ్మత్తు పనులను పూర్తి చేయడం జరిగింది. రైతుల కోసం పనులు చేసేందుకు ముందుకు వచ్చిన తెల్ల రవి యువసేన నిర్వాహకులు రవికుమార్ ను రైతులు అభినందించారు. వర్షాకాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో చెరువు మరమ్మత్తు పనులు తప్పనిసరి కావడంతో సకాలంలో స్పందించిన యువసేన సభ్యులకు దామర చెరువు కింద ఉన్న రైతులందరూ ధన్యవాదాలు తెలిపారు.



# హస్తం గూటికి ఎమ్మెల్యే సంజయ్

- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మారనున్న రాజకీయ సమీకరణాలు
- ఉమ్మడి జిల్లాలో మిగిలేది ఎవరు.?



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** ఉద్యమాల జిల్లా జగిత్యాల జిల్లా జగిత్యాల నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే కంటి వైద్య నిపుణులు సంజయ్ కుమార్ హస్తం గూటిలో చేరారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల ప్రాంతం ఒకటి. ఈ ప్రాంతం నుండి అప్పటి టిఆర్ఎస్ ఇప్పటి బి ఆర్ ఎస్ పార్టీ నుండి జగిత్యాల నియోజక వర్గం నుండి తలలు పండిన రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిని ఓడించి రెండు పర్యాయాలు గెలిచిన డాక్టర్ సంజయ్ కుమార్ ఆదివారం రాత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత రెండు రోజుల క్రితం నిజామాబాద్ జిల్లా బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ ,కూర వృద్ధుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి కారును దిగి రేవంత్ రెడ్డి తో కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. తాజాగా ఆదివారం నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పార్టీ మారడంతో కరీంనగర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలలో రాజకీయ పరిస్థితులు మారను న్నాయి. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కూడా పార్టీని మారుతారు అన్న ఊహాగానాలు విని పించాయి. ఏది ఏమైనా ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందన్న వాదనలు ఎప్పటినుంచో ఉన్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ నియోజకవర్గం నుండి గంగుల కమలాకర్ ,జగిత్యాల నియోజకవర్గం నుండి డాక్టర్ సంజయ్ కుమార్ ,సిరిసిల్ల నియోజక వర్గం నుండి కల్వకుంట్ల తారక రామారావు, కోరుట్ల నియోజకవర్గం నుండి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు గెలుపొందారు. వీరు నుండి తాజాగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హస్తం గూటికి చేరడంతో కరీంనగర్ జిల్లాలో రానున్న రోజుల్లో రాజకీయ పరిణామాలు మారనున్నట్లు తెలుస్తుంది. గంగుల కమలాకర్ గతంలో హస్తం గూటికి వెళ్లేందుకు ప్రయత్నాలు చేయగా పొన్నం బహిరంగంగా అడ్డుపడ్డట్లు చర్చ జరిగింది.


ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు కావలసిన మద్దతును, మార్క్ పరిపాలన కొనసాగించేందుకు ఆయన ఈ చేరికలను ప్రోత్సహిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గెలిచిన నలుగురు బి ఆర్ ఎస్ అభ్యర్థుల్లో గంగుల కమలాకర్ కాంగ్రెస్ గూటికి కమలం గూటికి త్వరలో చేరుతారు అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సిరిసిల్ల కోరుట్ల నియోజకవర్గాల నుండి కల్వకుంట్ల తారక రామారావు డాక్టర్ కల్వకుంట్ల సంజయులు ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తన ప్రాణం ఉన్నంతవరకు బి ఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని ప్రతి సందర్భంలో చెప్పుకుంటూ వస్తున్నారు. కానీ రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిస్థితులను గమనిస్తుంటే ఆయన కూడా పార్టీ మారుతారు అన్న అభిప్రాయాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా బి ఆర్ ఎస్ పార్టీ అధినేత తనయ కూడా లిక్కర్ స్కాం నుండి బయటకు వచ్చిన తర్వాత పార్టీ మారే ఆలోచనలు ఉందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీ అయినా( టీఆర్ఎస్) జాతీయ పార్టీగా మారిన (బీఆర్ఎస్) లేకుండా చేయడమే రేవంత్ లక్ష్యంగా కనిపిస్తుంది.

## పార్టీ విడడం ఆత్మహత్య కన్నా హీనమైన చర్య

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థానిక తహసిల్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టి దిష్టి బొమ్మను తగలబెట్టిన అనంతరం వారి ఇంటిని ముట్టడించిన జగిత్యాల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్,సీనియర్ నాయకులు ఓరుగంటి రమణారావు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపు రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ఉద్యమంలో పాల్గొనకున్న కెసిఆర్ పిలిచి మూడు సార్లు టికెట్ ఇచ్చారు.తల్లి పాలు తాగి రొమ్ము మీద గుద్దినటువంటి సంజయ్ వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఆయన అన్నారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కష్ట కాలంలో పార్టీని మోసం చేసి స్వార్థంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే డా.సంజయ్ ని జగిత్యాలలో తిరుగనివ్వమని.అలాంటి వారు బ్రతికున్న చచ్చిన శవంతో సమానమేనని ఆయన అన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ కల్వకుంట్ల కవితక్క చంటి పిల్లాడిలా పట్టుకుని కాలికి బట్ట కట్టకుండా తనే ఎమ్మెల్యే గా తిరిగి మూడు సార్లు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించి రెండు సార్లు ఎమ్మెల్యే గెలిపిస్తే నమ్మక ద్రోహానికి ఒక ప్రతిరూపం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు కూడా తమ ఓటు వృథా అయిందని స్వచ్ఛందంగా వచ్చి తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ నిజంగా నీకు దమ్ము ధైర్యం ఉంటే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు పై గెలిచిన నువ్వు రాజీనామా చేసి మళ్ళీ పోటీకి రావాలని ఆయన అన్నారు.

# ఆరోగ్యమే అసలైన సంపద

## లెజెండరీ గ్రాండ్ మాస్టర్ వీరాచారి



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** ఆరోగ్యమే అసలైన సంపదని లెజెండరీ గ్రాండ్ మాస్టర్ వీరాచారి అన్నారు. సోమవారం వేదశ్రీ స్మారక సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు స్థానిక కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల సిరిసిల్లలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లెజెండరీ గ్రాండ్ మాస్టర్ పి వీరాచారి మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ప్రజలు మానసిక ఒత్తిడిలకు అధికంగా లోనవుతున్నారని, శారీరకంగా దృఢంగా ఉంటేనే ప్రజలు మానసిక దృఢత్వాన్ని, ప్రశాంతతను పొందుతారని , ఏకాగ్రత తో లక్ష్యసాధనకు కృషి చేస్తారని అన్నారు. సమాజంలో సోషల్ మీడియా వినియోగం అధికంగా ఉందని శారీరక శ్రమ తగ్గిందని ఇది సమాజానికి శ్రేయస్కరం కాదని అన్నారు. మనిషి ఆరోగ్యంగా ఉండటమే అసలైన సంపదని ఆరోగ్యవంతులే ఈ దేశానికి వెన్నుముకని అన్నారు. నేటి సమాజంలో స్వలాభాఆపేక్ష అధికంగా ఉందని దానికి విరుద్ధంగా వేదశ్రీ స్మారక సమ్మర్ క్యాంప్ 45 రోజులుగా మాస్టర్ ఓరగంటి రామకృష్ణ ఉచితంగా నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. గత 30 ఏళ్లుగా సిరిసిల్లతో తనకు అనుబంధం ఉందని అసలైన ఆర్ట్ కలిగిన మాస్టర్ల వద్దకే విద్యార్థులను పంపించాలని త ల్లిద ండ్రుల కు సూచించారు. నకిలీ మాస్టర్ల వల్ల ఆర్ట్‌కు చెడ్డ పేరు వస్తుందని బాధను వ్యక్తం చేశారు. ఎవరైనా పూర్తిస్థాయిగా నేర్చుకొని నిపుణతో కలిగి ఉంటేనే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందని అన్నారు. విద్యార్థులకు 45 రోజులుగా ఉచిత శిక్షణ అందించిన మాస్టర్ రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల కుంపు అకాడమీ డైరెక్టర్ ఓరగంటి రామకృష్ణ మాట్లాడుతూ వేదశ్రీ స్మారకార్థం కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల సిరిసిల్ల విద్యార్థులకు ఉచితంగా మార్షల్ ఆర్ట్స్ కరాటే యోగ కర్ర సాము నేర్పుతామని బాలికల ఆత్మరక్షణకు ఈ విద్య ఎంతో ఉపయోగపడుతుందని ఆరోగ్యవంతమైన సమాజానికి నా వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ దేవత ప్రభాకర్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్ గౌడ్, తెలంగాణ జేఏసీ నాయకులు రాచర్ల వెంకన్న, టిఎస్ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హజునాయక్ టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం సమ్మయ్య మరియు మాస్టర్లు శ్రీధర్ గౌడ్ కనక ప్రసాద్ కనకయ్య సమ్మయ్య ప్రవీణ్ ఉమా సిరిసిల్ల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సమ్మెట శ్రీనివాస్, రమేష్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్యున్నత ప్రతిభ కలిగించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శనలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.



## రేపు పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చిన ఏబీవీపీ



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జూన్ 26వ తేదీన తలపెట్టిన పాఠశాలల బందు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా కన్వీనర్ రెగోడ్ నగేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో జరుగుతున్నటువంటి అక్రమ ఫీజుల దోపిడికి అడ్డు అదుపు లేకుండా పోతుంది అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుందాం అంటే విద్యార్థులకు మౌలిక వసతులు సరిగ్గా లేవని కావున ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని,ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలో ఫీజులను అరికట్టి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలన్నారు. పాఠశాల విద్యలో నెలకొన్న ఇతర సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ జూన్ 26న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బందుకు ఏబీవీపీ పిలుపునివ్వడం జరిగింది కావున అన్ని పాఠశాలల యజమాన్యాలు బందులో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.



## ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీ యూనియన్ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ఘన విజయం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** దుండిగల్, సారెగూడెం లోని ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీ లో సోమవారం జరిగిన యూనియన్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కార్మిక విభాగం బీఆర్‌ఎస్ కెవి అభ్యర్థి మల్లేష్‌పై ఎన్ టీయూసీ తరపున అధ్యక్షుడిగా ఫోటి చేసి న ఎం.రాము గౌడ్ ఘన విజయం సాధించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి కంపెనీ సలహాదారులుగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా శంకర్‌తో పాటు పలువురు సభ్యులుగా రాముగౌడ్ ప్యానెల్ ఘన విజయాన్ని సాధించా రు. ఈ సందర్భంగా గౌడ్ మాట్లాడుతూ తమ విజయానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి కి, కంపెనీ ఉద్యోగులకు, గ్రామ పెద్దలందరికీ రాము గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఘన విజయం సాధించిన రాము గౌడ్ ప్యానల్ కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు సదానందం, గ్రామ పెద్దలు, కంపెనీ ఉద్యోగులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన జువ్వాడి నర్సింగరావు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆస్పత్రిలో ఎంతమంది సిబ్బంది ఉన్నారో వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎంతమంది డాక్టర్లు, సిబ్బంది కావాలని అడిగారు. ఆసుపత్రి పూర్తిస్థాయిలో కానందున కాంట్రాక్టర్ తో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని కోరారు త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఆసుపత్రికి కావలసిన అన్ని సౌకర్యాలు సమకూర్చేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు అనంతరం వెటర్నరీ కళాశాలను సందర్శించి కళాశాలలో ఎంతమంది వైద్యులు ఉన్నారో, మౌలిక వసతులు అవసరం ఉన్నాయో, వైద్య సిబ్బంది అవసరం ఉందా అని కళాశాల డీన్ డాక్టర్ శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్న జువ్వాడి నర్సింగరావు ఏమైనా అవసరాలు ఉంటే తనను సంప్రదిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు.

# మానవత్వమే ఆయన మార్గం

- కార్మిక సంక్షేమమే ఆయన లక్ష్యం
- అక్రమార్కుల పాలిట సింహ స్వప్నం
- దీన జనులకు ఆపన్న హస్తం
- కార్మికుల నేత రవిసింగ్
- జన్మదినం సందర్భంగా
- తెలంగాణ ప్రభ కథనం






**తెలంగాణ ప్రభ, (కుత్బుల్లాపూర్ ) :** మనుషులు మర యంత్రాల్లా బతికే హైదరాబాద్ మహా నగరంలో పారిశ్రామిక వాడల్లో పని చేసేందుకు ఎందరో కార్మికులు వలస జీవుల్లా నగరానికి వస్తుంటారు.కాలుష్య కోరల్లో, ఊపిరి సలపని విష వాయువుల మధ్య పనిచేస్తూ ప్రమాదాల బారిన పడి ఊపిరి ఆగిన ఎందరో అబాగ్యుల కుటుంబాలు దిక్కు తోచని దీన స్థితిలో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుంటారు.ఆపద సమయంలో అయినవారే మొకం చాటేసే ఈ రోజుల్లో ఆ నాయకుడు ఆపదలో వున్న కార్మికులకు కొండంత అండగా ఉండి ఆదుకుంటాడు. దీన జన బాంధవుడిగా, కార్మిక సంక్షేమే ధ్యేయంగా కార్మిక వర్గాలకు కొండంత అండగా ఉంటాడు. కాలుష్య కర్మాగారాలలో పనిచేస్తూ ప్రమాదాల బారిన పడే శ్రమ జీవులకు పెద్ద దిక్కుగా ఉండి భరోసా ఇస్తాడు.మానవత్వానికి మారుపేరుగా నిలిచే కార్మిక నాయకుడు రవి సింగ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ ప్రభ కథనం.

**అసమానం ఆయన సేవలు**

ఒకనాడు సామాన్య కార్మికుడిగా పనిచేసిన రవిసింగ్ కార్మికుల కష్టం తెలిసినవాడు. శ్రమ విలువ తెలిసిన ఆయన పారిశ్రామిక వాడల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారి జీవన గమనం పై పూర్తి స్థాయి అవగాహన వున్న నాయకుడు.ఒకనాడు శ్రమ జీవిగా ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న ఆయన నేడు కార్మిక నాయకుడిగా,బిఆర్ఎస్ కే వి రాష్ట్ర నేతగా కార్మికుల కుటుంబాలకు కష్ట కాలంలో అండగా ఉంటున్నాడు. పారిశ్రామిక వాడగా పేరొందిన జీడిమెట్ల తో పాటు బాలానగర్,రంగారెడ్డి నగర్ కూకట్పల్లి ప్రశాంత్ నగర్, మియాపూర్, బొల్లారం తో పాటు హైదరాబాద్ నగరం లో ఏ ప్రాంతంలో కార్మికులకు ఆపద వచ్చినా తక్షణమే ఆ ప్రాంతానికి వెళ్లి ప్రమాదం లో వున్న కార్మికులకు అండగా నిలబడతాడు.

**అక్రమార్కుల పాలిట సింహాస్వప్నం**

కార్మికులకు అన్యాయం జరిగితే సాహించేది లేదని చెప్పే రవిసింగ్ వారి హక్కులను కాపాడేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాడు.కార్మిక చట్టాల అమలు కోసం అనేక పోరాటాలు చేసాడు.పలు కంపెనీలలో పనిచేసే కార్మికులకు యాజమాన్యాలు వేతనాలు ఇవ్వకున్నా,కార్మికులను ఇబ్బందులకు గురి చేసినా ఆ యాజమానన్యాల పై కార్మికులను కూడగట్టి పోరాటం చేస్తాడు. యాజమాన్యాలు దిగి వచ్చి కార్మికులకు న్యాయం చేసే వరకు పట్టు వదలని విక్రమార్కుడిలా పోరుబాట కొనసాగిస్తాడు. ప్రమాదాల బారిన పడిన కార్మికులకు వైద్య సేవలు అందేలా చూసి భరోసా ఇస్తాడు. ప్రమాదవశాత్తు కంపెనీలలో పనిచేస్తూ చనిపోయిన బాధిత కుటుంబాలకు యాజమాన్యాల నుండి నష్ట పరిహారం అందేలా కృషి చేస్తాడు.ఒక్కో సందర్భంలో ఒక్క కార్మికుడి కుటుంబానికి 20 లక్షలకు పైగా నష్ట పరిహారం ఇప్పించడంటే కార్మికుల పట్ల రవిసింగ్ గు వున్న నిబద్ధత ఉదాహరణ గా చెప్పవచ్చు. ఎల్లలు లేకుండా సరి హద్దులు చేరిపేస్తూ ఎక్కడ కార్మికులు ఆపదలో ఉంటే తక్షణమే సంఘటనా స్థలానికి వెళ్లి ఆదుకుని అండగా ఉంటాడు. ఏ యాజమాన్యం కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందో ఆ యాజమాన్యాల భరతం పట్టి కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తాడు.ఇలా నిరంతరం కార్మికుల సంక్షేమమే పరమావదిగా పనిచేసే రవిసింగ్ సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమ శక్తి అవార్డు ఇచ్చి గౌరవించింది. తమ బతుకుల్లో వెలుగులు నింపడం కోసం, తమ హక్కుల సాధన కోసం పాటుపడుతున్న రవిసింగ్ జన్మదినం అంటే కార్మికుల వర్గాలకు పండగ రోజే..





# మత్స్యకారులకు అవగాహన సదస్సు

**తెలంగాణ ప్రభ (కూసుమంచి) :** మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్యకారులకు జరుగుతున్న రీ సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్-అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమంలో డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ మాట్లాడుతూ... "రీసెర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్స్ ను" పూర్తిగా సద్వినియోగపరుచుకొని మత్స్య రైతులు తెలంగాణ రాష్ట్రంలో చేపల దిగుబడిని మరింత పెంచగలరని తెలిపారు. పాలేరు ఎంపీటీసీ శీలం నాగమణి మాట్లాడుతూ తెలంగాణ మత్స్య రైతులు ఆక్వాకల్చర్ రంగంలో ముందుకు రాణించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సబ్సిడీ పథకాలతో పాటు బ్యాంకులలో రైతులకు ఉండే వివిధ పథకాలు, లోన్లను కూడా ఉపయోగించుకొని ఆక్వా రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. కుమారి శ్రీ టి. భార్గవి సీనియర్ రీసెర్చ్ ఫెలో మత్స్య పరిశోధన స్థానం పాలేరు లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాల ప్రాముఖ్యత ఉపయోగాల గురించి షెడ్యూల్డ్ కులాల మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త, మత్స్య పరిశోధన స్థానం పాలేరు లో ఆక్వాకల్చర్ సిస్టమ్స్ లలో" నీటి నాణ్యత ప్రమాణాలు, వాటి యొక్క ప్రాముఖ్యత, యాజమాన్యం మరియు వాటి యొక్క సగటు విలువల గురించి మత్స్య రైతులకు సంక్షిప్తంగా తెలియజేశారు. ఎస్. నాగరాజు సీనియర్ రీసెర్చ్ ఫెలో మత్స్య పరిశోధన ఆక్వా కల్చర్ సిస్టమ్స్ లలో సర్వసాధారణంగా వచ్చే చేపల వ్యాధులను గూర్చి మరియు వాటి యొక్క నివారణ మార్గాలను గురించి అదేవిధంగా చేపలకు వచ్చే వ్యాధులను నిర్ధారించడానికి, వ్యాధి నివారణ చర్యలు చేపట్టడానికి, కేంద్ర ప్రభుత్వం వారి సహకారంతో ఎన్ బి ఎఫ్ జి ఆర్ మరియు నాస్పాడ్ వారు కలిసి సంయుక్తంగా ప్రవేశపెట్టిన "రిపోర్ట్ ఫిష్ డిసీజెస్ యాప్ గురించి తెలంగాణ మత్స్య రైతులకు సవివరంగా వివరించడం జరిగింది.చివరిగా ప్రశంస పత్రాలను మత్స్య రైతులకు అందించారు.ఈకార్యక్రమంలో ఖమ్మం, సూర్యాపేట జిల్లాలో మత్స్యకారులు సుమారు 25 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

